# విశాలాంధ్ర గుంటూరు జిల్లా

## గంజాయి నిషేధానికి నడుం బిగించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గంజాయి నిషేధానికి ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని, యువత, విద్యార్థుల్లో గంజాయి వల్ల జరిగే నష్టాలపైన అవగాహన పెంచుకోవాలని పశ్చిమ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర, అర్బన్ టీడీపీ అధ్యక్షులు దేగల ప్రభాకర్, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ పిలుపునిచ్చారు. గంజాయి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన పోస్టర్‌లను మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కోవెలమూడి రవీంద్ర, దేగల ప్రభాకర్, డాక్టర్ నిమ్మల శేషయ్య, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్‌లతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేములకొండ శ్రీనివాస్, దామచర్ల శ్రీనివాస్, కార్యదర్శి ఘంటసాల సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-దుగ్గిరాల : మృతురాలి దహన సంస్కారాల కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆర్కే రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పేరకల పూడి గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధురాలు అద్దంకి శాంతమ్మ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించారు. వృద్ధురాలి మరణ వార్తను స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్కే ఆమె మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ దహన సంస్కారాలు నిర్వహించేందుకు మంగళవారం ఆర్థిక సహాయాన్ని వైసీపీ నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు, పేరకలపూడి సర్పంచ్ గంపల గంగాధర్, నాయకులు నూతలపాటి కేశవరావు, నల్లగొర్ల నాగేశ్వరరావు, ఆళ్ల మహేష్, కాబోతు కర్నూరావు తదితరులు పాల్గొన్నారు.

## పన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందండి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2023-24) సంబంధించిన ఆస్తి పన్నును ఏక మొత్తంగా ఏప్రిల్ నెలాఖరులోపు చెల్లించే వారికి మొత్తం పన్నుపై 5 శాతం రాయితీ లభిస్తుందని, డిమాండ్ నోటీసులు కోసం వేచి చూడకుండా కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్కులను సంప్రదించి పన్ను చెల్లించి రాయితీని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పూలే ఆశయ సాధనకు కృషి చేస్తాం: కేసన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు తెలియజేశారు. గుంటూరు చుట్టగుంట బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో జ్యోతిభా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి జోహార్లు తెలిపారు. శంకర్ రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పూలే కృషి చేసారని ఆయన పేర్కొన్నారు. పూలే స్ఫూర్తితో బీసీల హక్కుల కోసం పోరాడతామని చెప్పారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ పూలే కన్న కలలు నిజం చేయాల్సిన బాధ్యత బీసీలందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అన్నవరపు నాగమలేశ్వర, మల్లె ఈశ్వర్ రావు, ముప్పానా వెంకటేశ్వర్లు, కొల్లూరి హనుమంత రావు, ద్వారకా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వార్షిక క్యాలెండర్‌ను అమలు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : గ్రూప్-2, వివిధ శాఖల లోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో విజయవాడలోని ఏపీపీఎస్సీ కార్యాలయంలో ఏపీపీఎస్సీ మెంబర్ సలాం బాబుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ ఐక్యవేదిక కన్వీనర్ కొలికొండ వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలు నుంచి లక్షలాది మంది నిరుద్యోగులు ఎదురుచూసే గ్రూప్-2 ఉద్యోగాలు భర్తీ చేయలేదని, వాటిని వెంటనే భర్తీ చేయాలని, అలాగే వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు కూడా తక్షణమే నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సలాం బాబు మాట్లాడుతూ త్వరలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టేందుకు కమీషన్ అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని తెలియచేశారు. కేవీ ప్రవీణ్, రవికుమార్, భరత్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## 14,15 తేదీల్లో విజ్ఞాన్‌లో క్రీడా మహోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు, పలకలూరు రోడ్డులోని, విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఈ నెల 14, 15 తేదీల్లో 'విజ్ఞాన్ ప్రవంతి' పేరిట భారీ ఎత్తున సాంస్కృతిక, క్రీడా మహోత్సవం నిర్వహించబోతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.అనురాధ వెల్లడించారు. విజేతలకు ధన రూపంలో బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. క్రీడా విభాగంలో పురుషులు, మహిళలకు విడివిడిగా.... క్రికెట్, కబడ్డీ, కోకో, వాలీబాల్, త్రోబాల్, బాడ్మింటన్, టెన్నికాయిట్, షాట్‌పుట్, రన్నింగ్ వంటి వాటిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అలాగే వ్యాసరచనలు, క్విజ్, డాన్సింగ్, సింగింగ్, నాటకాలు వంటి వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. స్పాట్ రిజిస్ట్రేషన్ అవకాశం ఉందని తెలిపారు. 9866399808, 8500504361లను సంప్రదించవచ్చని వెల్లడించారు. ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలని, పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# దళితులు, మైనారిటీలకు రక్షణ కరవు..

### డాక్టర్ అచ్చన్న మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలో దళితులు, మైనారిటీలకు రక్షణ లేకుండా పోయిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. మంగళవారం సీపీఐ చలో విజయవాడ కార్యక్రమం పిలుపునిచ్చిన నేపథ్యంలో తాడేపల్లిలోని రామకృష్ణ తన నివాసం నుంచి సీపీఐ నేతలతో కలిసి కొంత దూరం ర్యాలీగా విజయవాడ బయలుదేరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సాక్షాత్తు ముఖ్యమంత్రి సొంత జిల్లాలో(కడపలో) ఓ జిల్లా స్థాయి అధికారిని దారుణంగా కిడ్నాప్ చేసి చంపడం దుర్మార్గం అన్నారు. ఆ ఘటనపై ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సీఎం కనీసం వారి కుటుంబాన్ని ఫోన్‌లో కూడా పరామర్శించలేదని అన్నారు. కనీసం పంచానామ, పోస్ట్‌మార్టం చేసేటప్పుడు కూడా కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వలేదని అన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం దళితులపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని అన్నారు. గతంలో సుధాకర్ విషయంలో ఇదే జరిగిందని ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్‌ని హత్య చేసి డోర్ డెలివరీ చేశారని విమర్శించారు. పైగా వారి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేసి పూలదండలు వేసి ఊరేగిస్తున్నారని ఒక దిక్కుమాలిన ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉందని మండిపడ్డారు. అలాగే మైనార్టీ కుటుంబాలపైన నంద్యాలలో సలాం కుటుంబం, హాజీర కుటుంబ విషయంపై వీటన్నిటిపై న్యాయ విచారణ జరిపించాలని కోరారు. ప్రత్యేకించి డాక్టర్ అచ్చన్న మృతిపైన సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో దళితులు, మైనార్టీలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పోలీసులు కడప, అనంతపురంలో సీపీఐ నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

జాతీయ రాజకీయ పార్టీలకు హోదా ఉపసంహరణపై రామకృష్ణ స్పందించారు. రాజకీయాల్లో ఒక చరిత్ర కలిగిన పార్టీలు భారత జాతీయ కాంగ్రెస్, భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఎన్నికల కమీషన్ వెనుక రాజకీయాల ఒత్తిడి ఉండి ఉండొచ్చునని అన్నారు. అంత తొందరపాటు చర్య తీసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాల్లో మేము ఖచ్చితంగా గెలుస్తామని చెప్పారు. పోరాడే పార్టీలకు ఇదంతా పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. అజ్ఞాతంలో ఉన్నప్పుడే మేము చేయాల్సిన పనులు చేశామని అన్నారు. గతంలో పోరాడి ఆస్తులు పోగొట్టుకున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శులు తుడిమెల్ల వెంకటయ్య, ముసునూరు సుహాస్, మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, చిన్ని సత్యనారాయణ, జవ్వాది సాంబశివరావు, బుర్ల శ్రీనివాసరావు, పంతగాని మరియదాసు, గుత్తు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత, సమరసతలకై పోరాడిన జ్యోతిబాపూలే

విశాలాంధ్ర-గుంటూరు : మహిళా సాధికారత, సమరసతలకై పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని పలువురు వక్తలు కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా పూలే జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. వివిధ రాజకీయ పార్టీలు, ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ఆయా ప్రాంతాలలో పాల్గొని పూలే విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం నేషనల్ వైస్ ఛైర్మన్ జమీల్ అహ్మద్ బేగ్ గుంటూరు ట్రావెలర్స్ బంగ్లా వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రఫీ బేగ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



**బీజేపీ ఆధ్వర్యంలో:** బీజేపీ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ట్రావెలర్స్ బంగాళా వద్ద గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శనక్కాయల ఉమా శంకర్, తోట రామకృష్ణ, వల్లూరు జయప్రకాష్ నారాయణ, అనుమోలు ఏడుకొండలు గౌడ్, పాలపాటి రవికుమార్, ఈమని మాధవరెడ్డి, అప్పిశెట్టి రంగ, నాగమల్లేశ్వరి, సురేష్ జైన్, సుధాకర్, వెంకట రమణ, చలపతి, బొలగాని సాంబయ్య, వెలగలేటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**పెదకాకానిలో:** మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో భారత ప్రథమ సామాజికతత్వవేత్త, సమన్యాయ సత్యశోధకుడు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన వ్యక్తి, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**దుగ్గిరాల టీడీపీ కార్యాలయంలో:** కార్యాలయంలో మంగళవారం సంఘ సంస్కర్త, స్ఫూర్తి ప్రధాత మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీ అనిత ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దుగ్గిరాల రైలు పేటలోని చెక్‌పోస్ట్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో చుండూరు ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు గూడూరు వెంకట్రావు, తాళ్ల అశోక్ యాదవ్, చుండూరు, ఉమామహేశ్వరరావు, కాకాని బాబు, పసుపులేటి యాదవ్, నూకతోటి రవి, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయంలో:** దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన దీనజన బాంధవుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జడ్పీటీసీ మేకతోటి అరుణ హాజరై మాట్లాడారు. ఈ సమావేశానికి సూపరింటెండెంట్ దేవరపల్లి వీరయ్య అధ్యక్షత వహించగా బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు, గాలం ఫణీంద్ర, నూతక్కి కోటేశ్వరరావు, కాబోతు కర్నూ రావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## 14 నుంచి జరిగే ప్రచార యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకానిలోని సీపీఐ కార్యాలయంలో పెదకాకాని గ్రామ సీపీఐ కార్యదర్శి పాటిబండ్ల డేవిడ్ రాజు అధ్యక్షతన మంగళవారం జరిగిన సీపీఐ-సీపీఎం సమావేశంలో సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, సీపీఎం పెదకాకాని మండల కార్యదర్శి నన్నపనేని శివాజీలు మాట్లాడుతూ గత 9 సంవత్సరాల పరిపాలనలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వ ఆధ్వర్యంలో భారతదేశంలో కఠిక పేదలు 9 కోట్ల మంది పేదలుగా ఉన్న దేశంగా నిలిచిందన్నారు. నిరుద్యోగులు ఎక్కువగా ఉన్న దేశంగా ప్రపంచంలో ప్రసిద్ధికెక్కిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చమురు ధరలు తగ్గితే భారతదేశంలో అధిక ధరలకు అమ్ముతున్నారన్నారు. రైతులపై పార్లమెంట్ సాక్షిగా ఊకదంపుడు మాటలు చెప్పి ఏమి సాధించావని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా బ్యాంక్‌లను మోసం చేసిన 27 మంది గుజరాతీ మోసగాళ్లను విదేశాలకు పంపిన ఘనుడు మోదీ అన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలు అన్ని ఏక గొంతుకతో మోసగాళ్లను అదుపులోకి తీసుకోవాలని అడుగుతున్న పట్టించుకోలేదని రాష్ట్రాన్ని దివాల తీయించడానికి కేంద్రం సిద్ధంగా ఉందని, పోలవరం ప్రాజెక్టును ఆపివేసి నిధులు మంజూరు చేయకుండా చేతులు దులుపుకొని అదానీ, అంబానీలకు కొమ్ముకాస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు కూడా బీజేపీని చూసి వణికిపోతున్నాయని ఎద్దేవాచేశారు. బీజేపీ కనుసన్నల్లో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుదన్న విషయం ప్రజలకు అర్థమైందని రాష్ట్రంలో జగన్, కేంద్రంలో మోదీ ప్రతిపక్ష పార్టీల నోరు నొక్కుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ-సీపీఎంల ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేది నుంచి బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి నాడు వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి గ్రామాల్లోకి వెళ్లి ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యపరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి సత్యనారాయణ, వి.శివయ్య, మోజేష్ బాబు, టి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అనాథలను ఆదుకోవడం అందరి బాధ్యత

విశాలాంధ్ర-ఫిరంగిపురం: సమాజంలో అనాథలను ఆదరించడం అందరి బాధ్యతని వారు భగవంతునితో సమానమని ఆర్థిక సహాయం అందించిన దాతను స్థానికులు కొనియాడారు. మండల కేంద్రమైన ఫిరంగిపురం అల్లంవారిపాలానికి చెందిన మంచి మనస్సున్న మహారాజైన కొమ్మా లింగారావు పూర్తి వికలాంగుడు చిల్ల దుకాణం అమ్ముకుంటూ కుటుంబంతో జీవిస్తున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఫిరంగిపురంలో సైకిల్‌షాపు మెకానిక్ పని చేసుకొని షేక్ మాబు సుభానీ కుటుంబంతో జీవనం సాగిస్తున్నాడు. అదేవిధంగా టాఫీ మేస్త్రిగా పనిచేసుకుంటూ కుటుంబంతో జీవిస్తున్న మహబూబ్ సుభానీలు ప్రమాదవ శాత్తు నవంబరు నెలలో సుభానీ రోడ్ ప్రమాదంలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న లింగారావు ఉదార స్వభావంతో పేద వారిని ఆదరించాలనే సంకల్పంతో భర్తలను కోల్పోయిన సుభానీ భార్య షేక్ మహిమున్నీసా, సైదాబీ రెండు కుటుంబ సభ్యులకు రూ.8వేల విలువగల నిత్యావసర సరుకులు ఒక్కొక్కరికి తన చిల్ల దుకాణం వద్ద లింగారావు మంగళవారం అందజేసి మానత్వాన్ని చాటుకున్నాడు. లింగారావు ఆదర్శంగా నిలిచారని స్థానిక ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.

## వైసీపీని ఆదరిస్తున్న అన్ని వర్గాల ప్రజలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైఎస్సార్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరి వారి అభ్యున్నతికి తోడ్పాటు అందించిన సీఎం వైఎస్ జగన్‌ను అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా తెలిపారు. ఈ మేరకు మంగళవారం నియోజకవర్గంలోని 7వ డివిజన్ పొత్తూరివారి తోటలో డిప్యూటీ మేయర్ షేక్.సజీల ఆధ్వర్యంలో 'జగనన్నే మా భవిష్యత్తు'కార్యక్రమం జరిగింది. అదేవిధంగా 51వ డివిజన్ శ్రీనగర్‌లో కూడా 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా ఇంటింటికి వెళ్ళి వైఎస్సార్ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్ అందిస్తున్న పాలనపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ పరిశీలకులు అడపా శేషుబాబు, తూర్పు వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా తదితరులు ఉన్నారు.

## గ్రామ సభలను నిర్వహించాలి

విశాలాంధ్ర-తాడికొండ : గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేస్తున్నాయి. వాటిని పరిష్కరించే నాధుడే కరువయ్యాడు. గ్రామసభల సక్రమ నిర్వహణ లేకపోవడంతో గ్రామ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా మారింది. గ్రామ సభలను నిర్వహించాలని సామాజిక కార్యకర్త ఏరువా అంజిరెడ్డి ప్రభుత్వ అధికారులను మంగళవారం కోరారు. గ్రామ సభలు ఏర్పాటు చేసే మూడు రోజులు ముందుగా గ్రామస్తులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

అలాగే అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమావేశాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ అవసరాలను గుర్తించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఈవోఆర్‌డీ, ఎంపీడీవోలను కోరారు.

## పూలే ఆశయ సాధన దిశగా సీఎం జగన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిపాలన ముందుకు సాగుతుం దని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా హిందూ కాలేజ్ సెంటర్‌లోని పూలే విగ్రహానికి నగర మేయర్ మనోహర్ నాయుడు, డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజీల, మిర్చియార్డు ఛైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ తదితరులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అప్పిరెడ్డి, మేయర్ మనోహర్‌నాయుడు మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూల నతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కీర్తించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, దిగువ కులాలకు సమాన హక్కుల సాధన కోసం సత్య శోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేసిన దార్శనికుడని కొనియాడారు.

## భారతదేశం సనాతన ప్రాచీన ధర్మశాస్త్రంతో ముడిపడి ఉంది..

విశాలాంధ్ర-మంగళగిరి : కంచి కామకోటి పీఠం 70వ పీఠాధిపతులు శ్రీవారి విజయ యాత్ర సందర్భంగా శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి వారి మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా, నిర్వాహకులు కామేశ్వర శర్మ దంపతులు స్వామి సేవ చేసుకున్నారు. అనంతరం శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహా స్వామి వారి ప్రవచనాలను భక్తజనులకు అందజేశారు. భారతదేశం సనాతన ప్రాచీన ధర్మశాస్త్రంతో ముడిపడి ఉంది మనం ధర్మాన్ని ఆచరించాలి ఆ ధర్మం శరీరంలో ఆరోగ్యాన్ని, బుద్ధిలో కుశలత తెలివితేటలు కలగజేస్తుందన్నారు. అలాంటి గొప్ప సంస్కృతి ఉన్న ఈ దేశంలో పుట్టిన మనం అదృష్టవంతులు నేడు మనం అలాంటి ధర్మాన్ని తెలుసుకోలేక, మనం ఏరోజు చూసినది ఆరోజే శాశ్వతమని అదే వాస్తవం అని భ్రమించకుండా సనాతన ధర్మశాస్త్ర గొప్పతనాన్ని తెలుసుకోవాలని సూచించారు. ఈ దేశం ఒకటిగా ఉండాలన్నా... శాంతిభద్రతలతో ఉండాలన్నా. ప్రతిఒక్కరూ మనసులో కల్మషం లేకుండా జీవించాలంటే ధర్మానుసరణ ముఖ్యమని బోధించారు. జీర్ణమైన దేవాలయాలను, వేద పాఠశాలలను, జ్యోతిష్యశాస్త్రం ఆయుర్వేదం, కళా సంస్కృత పాఠశాలను, సంగీత పాఠశాలను పునరుద్ధరించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు శివశంకర్, దుర్గాప్రసాద్, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, టీడీపీ రాష్ట్ర మహిళ కార్యదర్శి ఆకుల జయసత్యలతో పాటు పలువురు ప్రముఖులు, గ్రామస్థులు, అధిక సంఖ్యలో స్వామి భక్తులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పొన్నూరు : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను 40 చట్టాలను విభజించి యజమానులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిందని దీని వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని ఏఐటీయూసీ గుంటూరు జిల్లా కన్వీనర్ ఎం.హనుమంతరావు అన్నారు. పొన్నూరులో స్థానిక ఐలాండ్ సెంటర్లో జరిగిన ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలను కార్మిక వర్గం ప్రతిఘటించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు 32 వేల మందికి క్లైములు చెల్లించాలన్నారు. ఆర్థిక సహాయం అందని భవన నిర్మాణ కార్మికులు రాబోయే ఎన్నికల్లో జగన్‌కు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ నెల 12వ తేదీన మంగళగిరిలో జరిగే ఏఐటీయూసీ గుంటూరు జిల్లా మహాసభలకు అధిక సంఖ్యలో పొన్నూరు నుంచి కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమములో ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు, పట్టణ కార్యదర్శి జంపని గోవిందరాజు, ఏడుకొండలు, సీతారామయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార యాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక గాంధీనగర్ నందు గల తెనాలి సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ, సీపీఎం నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు దేశవ్యాప్తంగా బీజేపీ విధానాలను నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో జరిగే ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలకు వామపక్ష నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 14న జరిగే అంబేద్కర్ జయంతి సందర్భంగా రైల్వే స్టేషన్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, సీపీఎం పట్టణ కార్యదర్శి షేక్ హుస్సేన్ వలి, సిపిఐ నాయకులు బొల్లిముంత కృష్ణ, ఎఐయస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్, ఎఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి పల్నాటి నాగరాజు, పట్టణ కార్యదర్శి బిల్లా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

విశాలాంధ్ర-తెనాలి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ప్రజలంతా మరోసారి జగనన్నను సీఎంగా ఆశీర్వదించాలని తెనాలి టౌన్ జగనన్నే భవిష్యత్తు కార్యక్రమ కన్వీనర్ మన్నవ ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సూచనల మేర 2,19,34 వార్డులలో స్థానిక వైసిపి నాయకులతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో వారు ప్రతి గడపకు వెళ్లి తమ ప్రభుత్వం చేపట్టి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి ఇళ్లకు స్టిక్కర్లు అంటించి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జగనన్నను, శివన్నను ఆశీర్వదించాలని కోరారు. తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. పథకాలందని వారు వివరాలు తెలియజేస్తే వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో చుండూరు శాయి, పొత్తూరు రాఘవ, చుండూరి రాజేశ్వరి, చీకటి రాజారావు, గృహసారధులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా కొనసాగుతున్న శిక్షణా శిబిరం

విశాలాంధ్ర-తెనాలి : ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి-అరసం ఆధ్వర్యంలో తెనాలి పట్టణ కళాకారుల సంఘం భవనంలో మంగళవారం కళాకారుల శిక్షణా శిబిరం కొనసాగింది. ఇప్టా జాతీయ నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు(అన్న) గని, చంద్రానాయక్, పెంచలయ్య, రచయితలు వల్లూరు శివప్రసాద్, కొమ్మాలపాటి శరశ్చంద్రలు పాటలు, నాటక శిక్షణకు సారథ్యం వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు నిర్విరామంగా శిక్షణా తరగతులు కొనసాగాయి. వివిధ జిల్లాల నుంచి వచ్చిన శిక్షకులు ఉత్సాహ పూరితంగా శిక్షణ పొందారు. బొల్లిముంత కృష్ణ, ఏఐటీ యూసీ నాయకులు వెంకట సుబ్బయ్య, నాటక దర్శకులు దేవిశెట్టి కృష్ణారావు తదితరులు సాంస్కృతిక కార్యక్రమాల ప్రాధాన్యతను తెలిపారు. గాయకులు తాము నేర్చుకున్న పాటలను మృదుమధురంగా గానం చేశారు.

## దేశం దశ మార్చేది ఆమ్ ఆద్మీ పార్టీనే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ దేశం దశ దిశ మార్చేది. మార్చగలిగేది ఒక్క ఆమ్ ఆద్మీ పార్టీయేనని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ టి.సేవకుమార్ అన్నారు. సోమవారం ఆమ్ ఆద్మీ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం జాతీయ పార్టీ హోదా ప్రకటించిన సందర్భంగా డాక్టర్ సేవకుమార్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత స్వార్థపూరిత, అధికార దాహ, అవినీతిమయ రాజకీయాలకు చరమగీతం పాడి, దేశాన్ని రక్షించుకోవాలంటే ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీని అన్ని రాష్ట్రాలలో ఆదరించాలన్నారు. ఇక నుంచి ఏ రాష్ట్రంలో.. ఏ ఎన్నికల జరిగినా ఆప్ తప్పకుండా పోటీ చేస్తుందన్నారు. దేశ భవిష్యత్తు..స్వార్థ రాజకీయాలకు బలవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల్లో ఎంత త్వరగా మార్పు, సామాజిక చైతన్యం వస్తే అంత త్వరగా దేశాన్ని రక్షించుకోవచ్చునన్నారు. పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక సమస్యలు సృష్టిస్తున్న వారు, తమ పార్టీలకు ముప్పు వాటిల్లుతుందని, అధికారం కోల్పోతామని భయపడుతున్న వారు ఆమ్ ఆద్మీ పార్టీపై అభాండాలు, ఆరోపణలు చేసే వారిని ప్రజాబలంతో ఆమ్ ఆద్మీ పార్టీ ధీటుగా ఎదుర్కొంటుందని హెచ్చరించారు.


### బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, గోరంట్ల, హైాసన్న మందిరం ఎదురు, ప్లాటినం కౌంటి, పీస్ బ్లాక్, ఫ్లాట్ నెం:510 కాపురస్తులు **పార్వం పెద్ద సుబ్బారామయ్య** గారి కుమారుడు **వెంకట సత్య నారాయణ** గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు, గుంటూరు డి.,పెదకాకాని (సబ్.డి.& గ్రామ) డి.నెం: 532 యు 2-30 శెంట్లు మింజుమలె వ.గ. 401లు స్థలము, అందలి డోర్ నెం:2-100, అసెస్మెంట్ నెం: 287, గల ఆర్.సి.సి డాబా ఇల్లు వగైరాలుకు సంబంధించిన ఆస్తిని విక్రయ **దస్తావేజు నెం: 3691/2021 యస్.ఆర్.ఓ పెదకాకానిలో ది: 10-11-2021**న కొనుగోలు చేసి రిజిస్టరు పొందిన ఆస్తికి చెందిన **లింకు దస్తావేజు నెం 3906/1966** యస్.ఆర్.ఓ పెదకాకాని **పన్నాల వెంకట ఆదిశేషు** గారి పేరుతో గల దస్తావేజు మరికొన్ని డాక్యుమెంట్లను కవరులో పెట్టుకొని **ది:06-04-2023**న జిరాక్స్ నిమిత్తం ఆటోలో గోరంట్ల వెంకటేశ్వర స్వామి దగ్గర గల జిరాక్స్ షాపుకు వెళ్ళుచుండగా సదరు డాక్యు మెంట్లు గల కవరు మార్గమధ్యంలో పోయినది. సదరు విషయమును జిరాక్స్ షాపు దగ్గర చూసుకొనగా కనిపించలేదు. కావున వచ్చిన దారిలో తిరిగి ఎంత వెతికినను దొరకలేదు. కావున ఎవరికైనా నా క్లయింటుకు సంబంధించిన పై తెలిపిన లింకు డాక్యు మెంట్ యొక్క ఒరిజినల్ దొరికిన యెడల నాకు గాని, నా క్లయింటుకు గాని తెచ్చి ఇచ్చిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లు కాక సదరు డాక్యుమెంటును ఉపయోగించి ఏ విధమైన లావాదేవీలు, అన్యాక్రాంతములు చేసిన యెడల నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

**P.M.B.G.Tilak,** Bcom, LL.B.,
Advocate, Nagaralu, Guntur.,
Cell No:9030644945



**IN THE COURT OF 4TH ADDL. SENIOR CIVIL JUDGE AT GUNTUR**
**O.S. No. 141 /2022**

**Between:**
**Pallapotu Gokul Prasanth**
Represented by his SPA Holder
Pallapotu Bala Srinivas - **Plaintiff**
And
**A. R. Enterprises** & 2 Others
**- Defendants**

**Address Particulars of Defendant No.1**
**A.R. Enterprises**
Rep: by it's **Mg. Partner Maturi Bala Krishna Rao, S/o. Jagan Mohana Rao,** Situated at D.No.713, Near Kali Gardens, Peda Kakani - 522508, Guntur District.

Please take summons that the above suit was filed by the plaintiff against Defendants No1 to 3 for recovery of suit claim of **21,51,640/-** and the same was posted to **28.04.2023** for your appearance **1st Defendant.** In case of failure to appear before this Hon'ble Court at **10-30 a.m., on 28.04.2023** either in person or through an advocate, the matter will be decided exparte.

Guntur,
12.04.23

**GOLI NARASIMHA RAO**
**GOLI RAMA DEVI** , ADVOCATES
# 32-13/1-3, ANJAIAH STREET,
NEAR SIVALAYAM,
MOGHALRAJPURAM,
VIJAYAWADA-520 010.
PH: 9848220034, 9700846688



**LOSS OF PASSPORT**

I, **KANNA NAGARAJU** S/o. KANNA LAKSHMI NARAYANA, R/o. D.No.27-6-32, Kannavari Thota 5th Lane, Guntur, Guntur District, A.P. I lost my original passport **No. N8452468** in my house on 31-03-2023. If anybody finds it, please inform me.

**Cell : 9703442345**



### టెండరు ప్రకటన

పేరేచర్ల గ్రామ పంచాయతి సంబంధించి గ్రామ పంచాయతి పరిధిలో గల రోడ్డు మార్జిన్, బిల్డింగులు మరియు ఇతర ప్రదేశములో ఏర్పాటు చేయబడినటువంటి **అడ్వర్‌టైజ్‌మెంట్ హోర్డింగులకు** సంబంధించి **అడ్వర్‌టైజ్‌మెంట్ టాక్స్ వసూలు చేసుకొనుటకు** గాను ప్రభుత్వ రేటుకు లోబడి అధనపు రేటుకు టెండరు పద్ధతి మీద ఆసక్తి గల ఇతర వ్యక్తులు లేదా సంస్థల వారి వద్ద నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు సీల్డుటెండర్లు గ్రామ పంచాయతి కార్యాలయము నందు పంచాయతి కార్యదర్శి గారికి లేదా వారిచే అనుమతి పొందిన వారికి ధరావత్తు చెల్లించి టెండరు దాఖలు చేసుకొనగలరు. సదరు టెండర్లు **ది.19.04.2023 తేదీ మధ్యాహ్నం గం.3.00**ని.ల వరకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం గం.3.30 ని.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏకారణం తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారికి పూర్తి అధికారం కలదు.

**షరతులు మరియు ఇతర వివరములు పంచాయతి కార్యాలయ పని వేళలయందు సంప్రదించగలరు.**

| వ.నెం. | వివరములు | టెండరు ధరావత్తు |
|---|---|---|
| 1. | గ్రామ పంచాయతీ పరిధిలో గల రోడ్డు మార్జిన్ బిల్డింగులపైన మరియు ఇతర ప్రదేశములలో గల అడ్వర్‌టైజ్‌మెంట్ హోర్డింగులకు పన్ను వసూలు నిమిత్తం. | 2000/- |

ప్రదేశము: పేరేచర్ల
తేది: 11.04.2023

సం// యం.డి.ఎ రహిమాన్
పంచాయతి కార్యదర్శి, గ్రామ పంచాయతి పేరేచర్ల.

# విశాలాంధ్ర
## పల్నాడు జిల్లా

## ఘనంగా పూలే జయంతి

**విశాలాంధ్ర-వినుకొండ:** నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాశం నాగమల్లేశ్వర రావు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను జాషువా కళా ప్రాగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజంలో సామాజిక మార్పుకోసం విద్య ఒక్కటే మానవాళికి మార్గం అని జోతిరావు పూలే గ్రహించి విద్యను బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి విద్యను బోధించి ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలను కూడా విద్య వేత్తలుగా ఎదిగేలా కృషి చేసి మహాత్మునిగా ఎదిగారని అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా బీసీ సంఘం అధ్యక్షుడు నాగమల్లేశ్వర మాట్లాడుతూ జ్యోతిరావు పూల విద్యవేత్త, ఒక మంచి సంఘ సంస్కర్త, మహిళలు విద్యలో ఇత్యాది రంగాలలో ఎదగాలని ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందించి వారికి సమాజంలో జరుగుతున్న వివక్షలను పారదోలేవిధంగా చైతన్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంగం అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యామా మురళి, దళిత ఐక్యవేధిక, విజ్ఞాన వేదిక కన్వీనర్ పెద్దెటి పోలేష్, పట్టణ బీసీ సంక్షేమ సంగం అధ్యక్షుడు రామారావు, ప్రముఖ లాయర్ సిద్దయ్య , సీనియర్ బీసీ నాయకులు మల్లెల సాంబశివరావు, ఎంఆర్‌పియస్ నాయకలు ప్రసన్నకుమార్, పిడుగు విజయ్ కుమార్, ఎ.శివ, పందిళ్ళ వెంకటేశ్వర్ల యాదవ్, నరసరావుపేటలోని స్కూల్ అధినేత స్వామీ, మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

**వినుకొండ:** మహాత్మా జ్యోతీరావ్ పూలే జయంతి సందర్భంగా వినుకొండ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు పాల్గొని ఆ మానవతావాది చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గ బి.సి నాయకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**వినుకొండ:** పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో మంగళవారం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు, సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పెదకూరపాడు రూరల్:** పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపు మేరకు అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని నిర్వహించారు. నందిగం ఆశీర్వాదం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు నల్ల మేకల వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రేపూడి తామస్, తరువాయి పాటి ఆంజనేయులు, ఏసుపాగు నాగయ్య, గాలిషా, అన్నవరపు నాగేశ్వరరావు , బోదెల సాంబిరెడ్డి, మొక్కపాటి వెంకటేశ్వరరావు, చిమట శ్రీనివాసరావు తదితరులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**మంగళగిరి :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరు మెయిన్ రోడ్‌లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహానికి సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, పంతగాని మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు ఎస్టీయూ ఆధ్వర్యంలో:** సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం ఎస్టీయూ భవన్‌లో పూలే చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పేరేచర్ల శ్రీనివాసరావు, హెడ్ క్వార్టర్ కన్వీనర్ వై.శ్యాంబాబు, ఎస్టీయూ నాయకులు కేవీ రమణ, జయచంద్ర, గురుబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు బార్ అసోసియేషన్‌లో :** గుంటూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే 196వ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేవీకే సురేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బీజీ పార్థసారధి, 4వ జిల్లా అదనపు జిల్లా జడ్జి జి.రామ్‌గోపాల్, హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సీనియర్ డిసిగ్నేటెడ్ కౌన్సిల్ వి.వేణుగోపాల్, జిల్లా గవర్నమెంట్ ప్లీడర్ పోకల వెంకటేశ్వర్లు, హైకోర్టు సీనియర్ న్యాయవాది వై.కోటేశ్వరరావులు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు దాసరి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆర్.నాగవంశీకృష్ణ, కోశాధికారి జి.విజయరాజ కుమార్, లేడి రిప్రెసెంటేటివ్ మద్దుర్తి స్వాతి, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు జి.అనురాధ, పి.బాబురావు, లేడి ఎగ్జిక్యూటివ్ పరుచూరి కుమారి, జూనియర్ ఎగ్జిక్యూటివ్‌లు జి.శ్రీలక్ష్మి, పూదోట రాజేష్ లింగం, సీనియర్ న్యాయవాదులు జి.సంతకుమార్, కె.భరద్వాజ, దూళ్ళ శ్రీనివాసరావు, కొండవీటి శ్రీనివాసరావు, చుక్కపల్లి రమేష్, వై.లక్ష్మి శైలజ తదితరులు పాల్గొన్నారు.

**రెంటచింతల:** జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు సత్రశాల టెయిల్పాండ్ విద్యుత్తు ప్రాజెక్టు ప్రాంగణంలో, రెంటచింతలలో ఘనంగా నిర్వహించారు. టెయిల్పాండ్ ఎస్‌ఈ వెంకట రమణ పూలే విగ్రహానికి పూలదండవేసి ఘనంగా నివాళి అర్పించారు. రెంటచింతలలోనూ పూలే చిత్రపటానికి పూలదండ వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఈఈలు శ్రీకాంత్, నాగరాజు, జయపాల్, సుబ్బారావు, పూజల వెంకట్రామయ్య, ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**దుర్గి:** మండల పరిధిలోని ధర్మవరం గ్రామం ఎస్సీ కాలనీ లో మంగళవారం మహాత్మా జ్యోతిభా పూలే 196వ జయంతిని దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డీబీఎఫ్ పల్నాడు జిల్లా జనరల్ సెక్రటరీ వడ్డె మధుసూదనరావు, దార్ల ఇస్సాకు, కూడల కిరణ్ కుమార్, వీరయ్య, కృష్ణవేణమ్మ, నాగేశ్వరి, వెంకట పున్నమ్మ, సువార్త పాల్గొన్నారు.

**గుంటూరు వైద్యం :** భారతదేశ తత్వవేత్త, సామాజిక విప్లవ నేత మహాత్మా జ్యోతిరావు పూలే అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకుని స్థానిక మార్కెట్ కూడలిలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు దొడ్డ రాజేంద్రప్రసాద్, ఉప్పలపాటి ముని, జిల్లా నాయకులు ఎర్రగుంట్ల సుజాతరావు, పసుమర్తి రమేష్ తదితరులు ఉన్నారు.

# భారత తొలి సామాజిక సంస్కర్త పూలే: మంత్రి అంబటి

**విశాలాంధ్ర-సత్తెనపల్లి :** భారతీయ తొలి సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని రాష్ట్ర జలవ నరుల శాఖ మంతి అంబటి రాంబాబు అన్నారు. పూలే 196వ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తొలి మహాత్మా బిరుదాంకితుడు, పీడిత వర్గాల దార్శనికుడు, ప్రథమ మహిళా విద్యా ప్రభోధకుడు, భారతీయ సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని మంత్రి అంబటి అన్నారు. పట్టణంలోని నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో ఉన్న దురాచారాలకు, కుల వివక్షకు వ్యతిరేకంగా 150 సంవత్సరాలకు పూర్వమే ప్రజలను కూడగట్టి పోరాడి, అనేక విజయాలు సాధించిన జ్యోతిబాపూలే దేశంలోని పీడిత వర్గాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. పూలే స్ఫూర్తితో నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బీసీ, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, బీసీ సంఘం నాయకులు తుమ్మల వెంకటేశ్వర్లు, ఉల్లంగుల ప్రసాద్, కౌన్సిలర్ అవ్వారు శీను, పెద్దింటి వెంకటేశ్వర్లు, వెలుగూరి శరత్, సహారా మౌలాలి, వల్లం నరసింహారావు, నందిగామ ఆదాం, చిలకా రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

**బీసీ సంఘాల ఆధ్వర్యంలో:** బీసీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాలూకా సెంటర్‌లో మంగళపూరి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి హారే కృష్ణ, వేముల ప్రసాదరావు, కంటూ వెంకట్రామయ్య, తుళ్లూరి శివరామకృష్ణ, బి.కమలాకర్, మల్లెల చిన్నప్ప, చింకా అంకమ్మ రావు, చావల వెంకటేశ్వర్లు, షేక్ చిన్న షరీఫ్, సైదా టైలర్, దద్దుళ్ల జగన్నాధం, మారేళ్ల చిరంజీవి, వెలదిన్ని సతీష్, పులహరి బానోజీ, చిలుక రమణయ్య, గుంటూరు గోవిందు, పల్లవి సాంబశివరావు, నందిగాం చిట్టి బాబు, బడిగంచుల మస్తాన్ రావు తదితరులు పాల్గొన్నారు.

**ఈపూరులో:** సమాజంలోని అట్టడుగు వర్గాల కోసం పూలే కృషి చేశారని, పూలే ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఈపూరు గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే 196 జయంతి సందర్భంగా మండల కేంద్రమైన ఈపూరు గ్రంథాలయంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు కథల పోటీలను నిర్వహించి నోట్ పుస్తకాలను బహుమతిగా అందజేశారు.

**అమరావతిలో:** సమాజంలో అంటరానితనం, అవమానం, అత్యాచారాలకు, వివక్ష మొదలైన అంశాలపై నిరంతరం కృషిచేసిన సామాజిక విప్లవాది జ్యోతిరావ్ పూలే అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ అన్నారు. అమరావతిలోని సీపీఐ కార్యాలయంలో పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలే వేసి నివాళులర్పించారు. రామకృష్ణ మాట్లాడుతూ ప్రముఖ సంఘసంస్కర్త, ఆలోచనపరుడు, కులం పేరుతో బడుగు, బలహీన, వర్గాల ప్రజలను ఎన్నో ఏళ్లగా అణిచివేతలకు గురిచేస్తున్నా వారిని గుర్తించి సమాజంలో అందరిలాగా వారికి సమాన హక్కులు ఉండే విధంగా కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సాగించారన్నారు. రైతుల కోసం వెనకబడిన వర్గాల ప్రజల హక్కుల కోసం మహిళలు, బాలికలు, విద్య ఉపాధి అవకాశాల కోసం జీవితాంతం పోరాడి అభాగ్యులైన పిల్లల అనాధ శరణాలయం ప్రారంభించిన మొదటి వ్యక్తి జ్యోతిబాపూలే అని కొనియాడారు. జ్యోతిబాపూలే 13 ఏటలో సావిత్రిబాయి పూలేతో వివాహం జరిగిందన్నారు. తనకు ఏడేళ్ల వయసు ఉన్నప్పటికీ ఒక మరాఠీ స్కూల్లో ప్రాథమిక విద్యను అభ్యసించారన్నారు. 1851లో జ్యోతిబాపూలే బాలికల చదువు కోసం పాఠశాలలను స్థాపించి వారికి చదువు చెప్పడానికి తన భార్యను ప్రోత్సహించారని కొనియాడారు.

**బీసీ సేన ఆధ్వర్యంలో:** మండలంలోని లేమల్లె గ్రామంలోని పంచాయతీలో బీసీ సేన ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ బీసీ సేన ఉమ్మడి జిల్లాల గౌరవ అధ్యక్షులు బంధంరావూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రెడ్డి రాజశేఖర్, బీసీ సేన ప్రెసిడెంట్ పీరు సాహెబ్, గోవర్ధన్, శంకర్, నాయక్, శ్రీనివాస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**రొంపిచర్లలో:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీబీహెచ్ పీయస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుల్లగూర సురేష్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీబీహెచ్ పీయస్ అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్, స్కూల్ హెడ్ మాస్టర్ మొహిద్దీన్ సాహెబ్ కలసి మహాత్మాజ్యోతీరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశానికి నాగేశ్వరరావు సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ మొహిద్దీన్ సాహెబ్ ప్రసంగించారు.

# జర్నలిస్టులకు ఉచిత వైద్య అందిస్తాం: మంత్రి

**విశాలాంధ్ర-చిలకలూరిపేట:** జర్నలిస్టుందరికీ ఉచిత వైద్యం అందిస్తానని.. త్వరలో చిలకలూరిపేటలో జర్న లిస్టుల కుటుంబాల కోసం మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి విడదల రజిని పేర్కొన్నారు. చిలకలూరిపేట పట్టణంలోని గ్రాండ్ వెంకటేష్ కన్వెన్షన్‌లో మంగళవారం చిలకలూరిపేట ప్రెస్ క్లబ్-ఏపీయూడబ్ల్యూజే నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. క్లబ్ అధ్యక్షులుగా అన్నలదాసు గిరి, ప్రధాన కార్యదర్శిగా షేక్ అబ్దుల్ సత్తార్, కోశాధికారిగా గాయాల వెంకట్‌లతోపాటు పలువురు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి విడదల రజిని మాట్లాడుతూ... విలేఖర్లకు జీతాలు ఉండవని.. సమాజం పట్ల ప్రజలకు అవగాహన పెంచి వారిని చైతన్యవంతులను చేయాలనే అభిరుచి మేరకు జర్నలిస్టులు వృత్తిలో కొనసాగుతారని తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో తాను రాజకీయ రంగప్రవేశం చేసినటప్పటినుంచి ఇప్పటివరకు తన ప్రయాణంలో జర్నలిస్టులు సహాయ సహకారాలు అందించారని గుర్తు చేసుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తాను కట్టుబడి ఉంటానని తెలియజేశారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు అంబటి ఆంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్‌లు మాట్లాడుతూ జర్నలిస్టుల సర్వతోముఖాభివృద్ధికి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంకృషి చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లగుర భక్తవత్సల రావు, పల్నాడు జిల్లా కన్వీనర్ వి మురళి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మస్తాన్‌వలి, ఐజేయు సభ్యులు శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## సాయి మార్కొండారెడ్డి వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

**విశాలాంధ్ర-మాచర్ల :** పట్టణంలోని ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాల స్థలాన్ని ముస్లింలు కబ్జాకు పాల్పడుతున్నారంటూ ఆ కళాశాల పూర్వపు విద్యార్థుల సంఘం నాయకులు కుర్రి సాయి మార్కొండాడ్డి చేసిన వ్యాఖ్యలను ముస్లిం మత పెద్దలు షేక్ అబ్దుల్ రహీం, షేక్ సులేమాన్, షేక్ ఫారూక్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా స్థానిక జండా చెట్టు షాదీ ఖానాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న పలువురు మతపెద్దలు మాట్లాడుతూ 1953వ సంవత్సరంలో మసీదు నిర్మాణం కోసం గతంలో ఒక దాత 12 సెంట్లు స్థలాన్ని కేటాయించి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. మాకు సంబంధించిన మసీదు స్థలాన్ని డాక్యుమెంట్ పత్రాల ప్రకారం స్థలం హద్దులు చూపించాలని అర్జీలను పెట్టుకోవడం జరిగిందన్నారు. డిగ్రీ కళాశాల స్థలం మాకు సెంటు భూమి కూడా అవసరం లేదని, మా మసీదు పేరుపై రిజిస్ట్రేషన్ అయిన స్థలాన్ని మాత్రమే మేము కోరుకుంటున్నామని వారు స్పష్టం చేశారు. మేము కూడా ఎస్‌కేవీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులమేనని, ఇప్పటివరకు డిగ్రీ కళాశాలకు చెందిన కొంత భూమి రేడియో స్టేషన్‌కు, మరికొంత భూమి కబ్జాకు గురైతే ఆ విషయంపై నాయకులు సాయి మార్కొండారెడ్డి ఎన్నడూ మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. మేము పీజీ కళాశాల నిర్మాణానికి వ్యతిరేకం కాదని, కానీ మసీదు స్థలాన్ని మాత్రమే అడుగుతున్నట్లు పేర్కొన్నారు. విషయంపై రెవెన్యూ అధికారులు స్పందించి మా స్థలాన్ని హద్దులతో మాకు చూపించి సహకరించాలని వారు కోరారు. మధార్ సాహెబ్, షేక్ అబ్దుల్ జలీల్, షేక్ సుభాని, షేక్ కరీముల్లా, జబ్బార్, షేక్ మస్తాన్, నజీర్, అబ్దుల్ రహీం, మహమ్మద్ హుస్సేన్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## బొంతా మస్తానమ్మ మృతికి సీపీఐ సంతాపం

**విశాలాంధ్ర-చిలకలూరిపేట:** ప్రజా నాట్యమండలి సీనియర్ కళాకారులు బొంతా జీవరత్నం భార్య, సీపీఐ నాయకులు భగత్‌సింగ్ మాతృమూర్తి బొంతా మస్తానమ్మ(60) మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సీపీఐ నాయకులు మండలంలోని వేలూరు గ్రామంలో ఆమె నివాసంలో భౌతిక కాయన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సుబాని, పార్టీ నాయకులు పేలూరి రామారావు, నాయుడు శివ, బి చైతన్య, బి శేషయ్య, శివలీల, లలితకుమారి, కరణం కోటేశ్వరరావు, సురభిరాజు, కందిమళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల భాషపై పట్టు సాధిస్తే భావ వ్యక్తీకరణ సులభం

**విశాలాంధ్ర-కారంపూడి:** విద్యార్థులు వంగ్ల భాషపై పట్టు సాధిస్తే భావ వ్యక్తీకరణ సులువవుతుందని ఎపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ పి వేణుగోపాలరావు పేర్కొన్నారు. మంగళవారం పాఠశాల నందు హమూస్ ఆంగ్ల అకాడమీ ఆధ్వర్యంలో ఆంగ్ల భాషపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఉపాధ్యాయులు జి రమేష్, ఎ లక్ష్మీ ప్రవంతి, డి వెంకటేశ్వర్లు, ఎన్ కిషోర్‌బాబు, ఎం నరేష్, పి సుభానిఖాన్, వి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**విశాలాంధ్ర-రెంటచింతల:** రెంటచింతల యార్డు సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగిన రహదారి ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందింది. పోలీసులు తెలిపిన ఘటనా వివరాలిలా ఉన్నాయి. బొల్లాపల్లి మండలం రేమిడిచర్లకు చెందిన బొజ్జ వెంకటరమణ (36) కుటుంబీకులు మనవడు అఖిలాష్ పుట్టు వెంట్రుకలు రెంటచింతల మండలం జెట్టిపాలెం మైసమ్మ అమ్మవారి గుడిలో తీయాలని నిర్ణయించుకున్నారు. మంగళవారం రేమిడిచర్ల నుండి రెంటచింతలకు చేరారు. ద్విచక్రవాహనాన్ని కుమారుడు అనిల్ నడుపుతుండగా వెంకటరమణ వెనుక కూర్చొంది. గుర్తు తెలియని ద్విచక్రవాహనదారు అడ్డురావటంతో రెండు వాహనాలు ఢీకొన్నాయి. ప్రమాదంలో వెంకట రమణ తలకు బలమైన గాయమైంది. వెంటనే పిడుగురాళ్ల ప్రవేట్ వైద్యశాలకు తరలిస్తుండగా మృతిచెందింది. వెంకట రమణకు భర్త గాలయ్య కుమారులు అనిల్, యలమంద, కుమార్తెలు రమణ, గాయత్రీలను కల్గి ఉంది. పోలీసులు కేసు పరిశీలిస్తున్నారు.

## తాగునీటి కోసం ప్రజల ఇక్కట్లు

**విశాలాంధ్ర-శావల్యాపురం:** మండల కేంద్రమైన శావల్యాపురం గ్రామంలో త్రాగునీటి పథకం మరమ్మత్తులకు గురికావడంతో తాగునీరు లేక రెండు రోజుల నుంచి ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. తాగునీటి చెరువులో పాచి పేరుకుపోవడంతో నీరు పచ్చగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కమిటీ ద్వారా తాగునీటి పథకం నిర్వహణ సజావుగా జరిగేది. కానీ ఇటీవల పంచాయతీ పరిధిలోకి తీసుకోవడంతో తాగునీటి పథకం నిర్వహణ పూర్తిగా కుంటుపడింది. పదేపదే మరమ్మత్తులకు గురై రోజుల తరబడి ప్రజలకు నీరు అందకపోయినా పట్టించుకొనే నాథుడే లేడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో గుంటూరు-గుంతకల్ రైల్వేలైన్ క్రిందగా పైపైన్ ద్వారా స్థానిక ఎస్టీ కాలనీకి తాగునీరు అందించేవారు. కానీ ఇటీవల నిర్వహించిన డబ్లింగ్ పనుల్లో పైప్లన్ తొలగించడంతో రెండు నెలలుగా ఎస్టీ కాలనీవాసులు త్రాగునీరు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక పంచాయతీ అధికారులు తాగునీటి పథక నిర్వహణపై పూర్తి స్థాయిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వేసవిలో కూడా తాగునీరు సక్రమంగా అందించకపోతే ఎలాగని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి పథకానికి మరమ్మత్తులు చేపించి వెంటనే తాగునీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## రీ సర్వే పనులు వేగవంతం చేయాలి : ఆర్డీవో

**విశాలాంధ్ర-నూజెండ్ల:** వైఎస్ఆర్ జగనన్న భూహక్కు-భూరక్ష పథకం కింద మండలంలో నిర్వహిస్తున్న రీసర్వే పనులను వేగవంతం చేయాలని నరసరావుపేట ఆర్డీవో మర్రెడ్డి శేషిరెడ్డి ఆదేశించారు. మండలంలోని ములకలూరు, తెల్లవాడు గ్రామాల్లో రీసర్వే పనులలో బాగంగా హద్దు రాళ్ళు ఏర్పాటు చేస్తున్న విధానాన్ని ఆర్డీవో శేషిరెడ్డి క్షేత్రస్థాయిలో మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రీసర్వే పూర్తయిన గ్రామాల్లో హద్దురాళ్ళు పాతి భూ యాజమాన్య హక్కు పత్రాలను పంపిణీ చేయనున్న నేపథ్యంలో హద్దురాళ్ళు పాతే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుబాబు, ఎంపిడివో షేక్ జిలాని భాష, ఈవోఆర్డీ రవికుమార్ మండల సర్వేయర్ హనుమంతరావు, ఏపీవో నాగేశ్వరరావు, వీఆర్వో బాలకిషోర్ పాల్గొన్నారు.

# కన్నుల పండువగా చెన్నకేశవ స్వామి రథోత్సవం

**విశాలాంధ్ర-మాచర్ల :** పల్నాడు ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ తిరుణాల మహోత్సవంలో భాగంగా మంగళవారం జరిగిన రథోత్సవం కన్నుల పండువగా సాగింది. ఉదయం 7 గంటల నుంచే స్వామివారిని దర్శించుకునేందుకు వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. రథోత్సవానికి ఏటా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు తరలిరావడం ఆనవాయితీగా మారింది. అదే క్రమంలో ఈ ఏడు కూడా భక్తులు భారీగా తరలిరావడంతో పట్టణంలోని పురవీధులు కిటకిటలాడాయి. భక్తులకు ఆలయంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఎండోమెంట్ ఈవో సాంబశివరావు అన్ని ఏర్పాట్లు చేశారు. రథోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి కుటుంబ సమేతంగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి భారీ ర్యాలీతో ఆలయాన్ని చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు స్వామి రథంపై పురవీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. చెన్నకేశవుని తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకొని నాలుగు రోజులుగా మహిళలు, విద్యార్థులు నిర్వహించిన కోలాటాలు, హరికథలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి. అదేవిధంగా మూడు రోజులు పాటు జరిగిన ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలను చూసేందుకు పలు జిల్లాల నుంచి భారీగా రైతులు తరలిరాగా, కార్యక్రమానికి పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు హాజరై ఇచ్చిన ప్రసంగాలు రాజకీయంగా వేడెక్కించాయి. పలు స్వచ్ఛంద సంఘాలు భక్తులకు పులిహోర, మజ్జిగ, మంచినీటిని అందించారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐలు టి.బాలకృష్ణ, షేక్ సమీముల్లా, జయ కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో చెన్నకేశవ స్వామి టెంపుల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 17 నుంచి వామపక్షాల ప్రజా చైతన్యయాత్రలు

**విశాలాంధ్ర-చిలకలూరిపేట :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ సమితి పిలుపు మేరకు నియోజకవర్గంలో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు వామపక్షల నాయకులు వెల్లడించారు. మంగళవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామ సుబ్బాయమ్మ, పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, సీపీఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు విల్సన్‌లు కలసి కార్యచరణను ప్రకటించారు. ఈ నెల 17, 18, 19 తేదీలలో నియోజకవర్గంలోని పట్టణం, రూరల్ మండలం, నాదెండ్ల, యడ్లపాడు మండలాల్లో వామపక్షాల ఆధ్వర్యంలో చైతన్య యాత్రలు కొనసాగుతాయని తెలిపారు. ఈ నెల 17వ తేదీ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం నియంతృత్వ విధానాలతో దేశంలో ఉన్న బీజేపీయేతర ప్రభుత్వాలపై ఉక్కుపాదం మోపుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు విభజన హామీల ప్రకారం రావలసిన నిధులను విడుదల చేయకుండా, పోలవరం ప్రాజెక్టు పనులను ముందుకు కదలనీయకుండా, రాష్ట్ర అభివృద్ధికి రాజధాని కోసం వెనుకబడిన జిల్లాల ప్రాంతాల అభివృద్ధి నిధులను విడుదల చేయకుండా మోకాలడ్డుతూ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసే విధానానికి పూనుకుందని విమర్శించారు. దేశం మొత్తం ప్రజానీకం అధిక ధరాభారాలతో అల్లాడిపోతున్నారని పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచేరన్నారు. వామపక్షాల ప్రజా చైతన్య యాత్రలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

**విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ :** దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులను అకృత్యాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ చలో విజయవాడకు బయలుదేరిన అఖిలపక్ష సీపీఐ ప్రజాసంఘాల నాయకులను పోలీసులు ముందస్తు భాగంగా నోటీసులు ఇవ్వటం అరెస్టులు చేయటం రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గ చర్య అని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. నియోజవర్గంలోని క్రోసూరు అచ్చంపేట అమరావతి పెదకూరపాడు సీపీఐ ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేయడం బాధాకరమని అన్నారు. ఈనాటి రాష్ట్ర ప్రభుత్వం దళితులు, మైనార్టీలకు న్యాయం చేయాలని డాక్టర్ రాజన్న మృతిపై సమగ్ర విచారణ జరపాలని దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్యే అనంత ఉదయ భాస్కర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ముస్లిం మైనార్టీ ఆడపిల్లలపై అత్యాచారాలు హత్యలకు పాల్పడిన దుండగులను శిక్షించాలని కోరడం నేరమా రాష్ట్రంలో ఇలాంటి దాడులు పెచ్చురిల్లితున్నా వైసీపీ ప్రభుత్వం చోద్యం చూస్తుందని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన సీపీఐ పోరాడుతూ ఉంటుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ప్రజాసమస్యలపై ఉద్యమాలు: జీవీ

**విశాలాంధ్ర-వినుకొండ:** ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తున్నాను తప్ప మరొకటి కాదని మాజీ ఎమ్మెల్యే పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం రాత్రి టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవి మాట్లాడారు. టిడిపి హయాంలోనే ఎన్ఎస్పి స్థలం మున్సిపాలిటీకి బదలాయించడం జరిగిందని. అందులో ప్రజా అవసరమైన నిర్మాణాలు చేపట్టాలని తెలిపామని, అయితే ఎన్నికల కోడ్ కారణంగా అప్పుడు ఆ పనులు నిలిచిపోయావన్నారు. అయితే నేడు ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అందుకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నాడని దీనిపై ప్రజా సమీకరణతో తాము ఆందోళనలు చేస్తున్నామన్నారు. వైసిపి ఈ నాలుగేళ్ల పాలనలో సాధారణ నిధులు తప్ప ప్రత్యేక నిధులు ఒక కోటి రూపాయలు కూడా తేలేకపోయారని జీవి విమర్శించారు. ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు నోటికి వచ్చి నట్లు పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నాడని జీవి అన్నారు. నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బ్రహ్మనాయుడుకు దూరమవుతున్న కారణంగానే ఆవేశపూరితంగా ప్రతిపక్ష నేతపై విరుచుకుపడుతున్నాడని జీవి అన్నారు. టిడిపి హయాంలోనే ప్రత్యేక నిధులు తెచ్చి నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో సిమెంటు రోడ్లు వేయించామని జీవి అన్నారు. ఈ నాలుగేళ్ల వైసిపి పాలనలో ఎక్కడ ఒక్క రోడ్డు వేయించిన దాఖలాలు లేవని జీవి అన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే బ్రహ్మనాయుడును చిత్తుగా ఓడించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు.

## సచివాలయ సిబ్బందితో సమీక్ష

**విశాలాంధ్ర-కారంపూడి:** మండలంలోని అన్ని గ్రామాల సచివాలయ సిబ్బందితో వివిధ అంశాలపై స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష నందు తహశీల్దార్ జి శ్రీనివాస్, ఎంపిడివో జి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సచివాలయాలకు సిబ్బంది నిర్ణీత సమయానికి రాకుండా, బయోమెట్రిక్ హాజరులో పాల్గొనని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి రోజు సచివాలయాలలో 3 గంటలకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. స్పందనలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని, స్పందనలో ప్రజలు యిచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. గ్రామాలలో ఉన్న పాఠశాలలను సచివాలయ సిబ్బంది సందర్శించి పాఠశాలలో అవసరమైన సౌకర్యాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పాఠశాల హెచ్‌ఎంలతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సంపద కేంద్రాలను సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలన్నారు. క్లాప్‌మిత్ర, షెడ్డుమిత్రల హజరును యాప్‌లో నమోదు చేయాలన్నారు. చెత్త సంపదకేంద్రాలలోని క్లాప్ మిత్రాలో మన మండలం జిల్లాలో 23వ స్థానంలో ఉన్నామని, సచివాలయ సిబ్బందిలో ఒక్కరితో ఒక్కరికి సహకారం లేకపోవడం వలన వెనుకబడి ఉన్నామన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గ్రామాలలో రక్తహీనత కలిగిన వారిని గుర్తించి వారికి వైద్యసహాయం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మేజరు పంచాయతీలలో నాన్‌టాక్స్ 50 శాతం మాత్రమే వసులు చేశారని, 100 శాతం పన్ను వసూలు అయ్యే విధంగా కార్యదర్శులు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కీర్తి సుధాస్రవంతి, ఈవోపిఆర్డీ సత్యప్రసాద్ పాల్గొన్నారు.

**పాస్‌పోర్టు పోయినది**

గుంటూరు శివ ప్రసాద్, S/o. గుంటూరు వెంకయ్య, 1-66/ఏ పెద్ద కొండాయపాలెం, ఈపూరు మండలం, పల్నాడు జిల్లా అనే నాకు చెందిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.R8533 088ను తీసుకుని జిరాక్స్ నిమిత్తం పెద్ద కొండాయపాలెం నుంచి ఈపూరు వెళ్ళుతుండగా మార్గమధ్యలో ఎక్కడో పోయినది. ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల 9052765261 తెలియజేయగలరు.

## అక్రమ అరెస్టులను ఖండించండి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : దళితులకు, మైనారిటీలకు, గిరిజనులకు రక్షణ కల్పించాలని కోరుతూ చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్ళుతున్న సీపీఐ నాయకులను ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు గొట్టుముక్కల బాలాజీ అన్నారు. మంగళవారం సిపిఐ పిలుపు ఛలో విజయవాడ కార్యక్రమానికి వెళ్ళుతున్న నాగాంజనేయులు, బాలాజీ, వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బందారు శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావును అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకువెళ్ళి నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనన్నారు. దళితులు, మైనార్టీలు, గిరిజనులకు రక్షణ కల్పించేవరకు పోరాటాలు కొనసాగిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వైసీపీ పాలనలో పేదల ప్రాణాలకు సంకటం

విశాలాంధ్ర-అద్దంకి : వైసీపీ పాలనలో పేదల ప్రాణాలకు సంకటం ఏర్ప డిందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని గోవాడ గ్రామానికి చెందిన గెల్లా ఏసు కిడ్నీ వ్యాధి బారినపడటంతో మంగళవారం ఎమ్మెల్యే పరామర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వాలు వేలకోట్ల రూపాయలు వెచ్చించి సంచార వాహనాలు 104 కొనుగోలు చేశారన్నారు. నేడు వైసీపీ ప్రభుత్వ బాధ్యత లేమి కారణంగా గ్రామీణ ప్రాతాల్లోని రోగులకు వైద్యం అందని ద్రాక్షలా మారిందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బీపి,షుగర్ ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారికి స్థానికంగానే వైద్య సేవలు అందించేందుకు 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం 104 అంబులెన్స్ సర్వీసులను ప్రారంభించిందన్నారు. ఇకనైనా వైసీపీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత రోగులకు నెలకు సరిపడా ఇవ్వాల్సిన మాత్రలు,మందులు అందించే ప్రక్రియను సజావుగా సాగేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సామాజిక దార్శనికుడు జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని భట్టిప్రోలు మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా పక్షపాతిగా మహిళల అభ్యుదయా నికి అహర్నిశలు శ్రమించారని అణగారిన వర్గాల అభ్యున్నతికి వారి విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని ఆయన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డి.లలితకుమారి, జడ్‌పిటిసి సభ్యురాలు టి.ఉదయ భాస్కరి, వైస్ ఎంపిపి కొతరపు పిచ్చయ్యశాస్త్రి, ఎంపిటిసిలు కె.పద్మావతి, డి.నాగకుమారి, ఎట జలజ, మండల స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ర్యాలీ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన భట్టిప్రోలులో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక రైల్వే గేటు వద్ద నుంచి రథం సెంటర్, చావలి సెంటర్ మీదుగా ప్రధాన బస్టాండ్ వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేశారు. జోహార్ జ్యోతిరావుపూలే, బిసిల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మురాల వాసుదేవ్, మండల అధ్యక్షులు కొతరపు యశోదకృష్ణ, మాచర్ల నాగరాజు, పోలి శెట్టి తిరు వెంగళరావు, వాకా భద్రయ్య, అరేపల్లి సుధాకర్, కుక్కల వెంకటేశ్వరరావు, దీసాల శివప్రసాద్, అరేపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు బాటలు వేసిన జ్యోతిరావ్‌పూలే

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్లలో మహిళా సాధికార తకు బాటలు వేసిన గొప్ప మహనీయులు మహాత్మా జ్యోతి రావ్ పూలే అని జిల్లా కలెక్టర్ కె.విజయ కృష్ణన్ అన్నారు. పూలే 197వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఆయన విగ్రహం వద్ద జిల్లా బీసీ సంక్షేమశాఖ నిర్వహించింది. జిల్లా కలెక్టర్ పుష్పమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. బాలికల విద్యను జ్యోతిబాపూలే ఎంతో ప్రోత్సహించారని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని మాలాంటి మహిళలు ఏంతో మంది బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ఆయన కృషిని గుర్తించి జిల్లాలోని బాలికలందరిని బాగా చదివించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీవో జి.రవీందర్, బీసీ సంక్షేమశాఖ అధికారిణి కల్పన, తహసీల్దార్ సంధ్యారాణి,డాక్టర్ డాక్టర్ చార్వాక, బీసీ సంఘాల నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, వి.శ్రీనివాస రావు, సిహెచ్ సతీష్, రెడ్డి సుబ్బారావు పాల్గొన్నారు.

**కొరిశపాడులో:** మండలంలోని మేదరమెట్లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలే జయంతి సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ముంద్రు అంజనేయులు, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావులు పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధిలో పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు అల్లడి అంజనేయులు జిల్లా ముస్లిం సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు సర్దార్ ఏపీఎస్పీడీసీఎల్ ఉద్యోగి వీరాంజనేయులు నల్లమల రామాంజనేయులు

జగన్నాథం యెహోను పులిపాటి వీరయ్య మహిళలు గాంధీ నగర్ వాసులు పాల్గొన్నారు.

**బల్లికురవలో..** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రజలలో సామాజిక చైతన్యం కోసం విశేషంగా కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ చింతల పేరయ్య, ఎంపీడీవో కృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పూలే 196వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షకు వ్యతిరేకంగా మూఢనమ్మకాల నిర్మూలనకు మద్యపానం,ధూమపానానికి వ్యతిరేకంగా నిలిచిన వ్యక్తి అన్నారు. మహిళా హక్కుల కోసం మహిళలు విద్యావంతులు కావాలని గుర్తించిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అన్నారు. సతీసహగమనాన్ని ఎదిరించి వితంతు వివాహాలను ప్రోత్సహించారన్నారు. విద్య ద్వారా సమాజంలో మార్పు వస్తుందని బలంగా నమ్మిన వ్యక్తి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి సీతామాలక్ష్మి, పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు, మండల కో ఆప్షన్ సభ్యులు శ్రీనువలి, దివ్య రామాంజనేయులు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

**చీరాలలో..** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రజలలో సామాజిక చైతన్యం కోసం విశేషంగా కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని పలువురు నాయకులు అన్నారు. సీపీఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జ్యోతిభా పూలే 196వ జయంతి సంద ర్భంగా గడియార స్తంభం వద్ద గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం చీరాల మునిసిపల్ కమిషనర్ రామచంద్రరెడ్డిని కలిసి చీరాలలో ఉన్న సమస్యలపై చర్చించారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ చీరాల నడిబొడ్డున ఉన్న టౌన్ హాలును కొందరు అధికారులు రాజకీయ నేతల అండదండలతో అక్రమించారని, ఆ షాపులు తెరవకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. చీరాలలో అంబేద్కర్ విగ్రహం పెద్దది ఏర్పాటు చేయాలని, ముక్కోణపు పార్కు సెంటరుకు అంబేద్కర్ సర్కిల్ అని పేరు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం, సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, అచ్యుతుని బాబురావు, కెవిపిఎస్ నాయకులు లింగం జయరాజు పాల్గొన్నారు.

**చీరాల:** బహుజనుల ఉద్ధరణ కోసం అనాడే సంఘ సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడు కనుకనే పూలేని మహాత్మ అని ప్రజలు పిలుచుకున్నారని, మహిళా విద్యా కాంక్షించి సావిత్రి బాయికి విద్య నేర్పి మహిళా పాఠశాల స్థాపించిన మహాత్మ జ్యోతిరావు పూలే చిరస్మరణీయులని దేవంగా కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర అన్నారు. పూలే జయంతి సందర్భంగా చీరాల గడియార స్తంభం సెంటర్‌లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాచర్ల మోహన రావు, బీరక సురేంద్ర మాట్లాడుతూ ఆధిపత్య వర్గాలకు వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలకు, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నాడు పోరాటం చేసిన మహానుభావుడు మహాత్మ జ్యోతి రావు పూలే అన్నారు. బిసి నాయకులు వఝ్ఞురి వెంకటస్వామి, నాగేశ్వరరావు, బీరక సురేష్, వీర ఆంజనేయయులు, హరీష్ కుమార్, యశ్వంతరావు, మల్లికార్జున రావు, బిసి నాయకులు పాల్గొన్నారు.

**బాపట్ల రూరల్ ..** ఒకటో వార్డు క్రిస్టియన్‌పేటలో పేర్లి సునిల్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197 జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి కాలేజీ చైర్మన్ పేర్లి సునీల్ నివాళులు అర్పించి అనంతరం సామాజిక అసమాన తల మీద అలుపెరగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే కొనియాడారు.

**వీసీకే పార్టీ ఆధ్వర్యంలో :** బాలికల విద్యను జ్యోతిరావు పూలే ఎంతో ప్రోత్సహించారని పూలేని స్ఫూర్తి తీసుకొని ఎంతోమంది బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకున్నారని వీసీకే పార్టీ జిల్లా అధ్యక్షులు రేగులగడ్డ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు సలగల చంటిబాబు, నియోజవర్గం బీసీ నాయకులు ఉప్పల వెంకటేశ్వర్లు, మహిళా విభాగం అధ్యక్షురాలు దాసరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**బీఎస్పీ ఆధ్వర్యంలో:** భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు మహాత్మ జ్యోతిరావు పూలే 196 జయంతి సభ బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కొచ్చర వినయ్ రాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు పాల్గొని అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశాడని తెలిపారు. భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులుగా దేశమనే దేహానికి బీసీలు ప్రాణం రక్తనాళాలు లాంటి వాళ్ళని చెప్పారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారతదేశనికి ముఖ్యమైన మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ జ్యోతి పూలే తన గురువు అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రకటించారన్నారు. గద్దం ఏలియా , ప్రముఖ న్యాయవాది కట్ట కొర్నేలయ్య, తమలపాకుల భాస్కరరావు, దాసరి లక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనధికార విద్యుత్ వినియోగదారులకు 2.56 లక్షల జరిమాన

విశాలాంధ్ర - జె. పంగు లూరు : విద్యుత్ చౌర్యం నేరమని ఎవరైనా అక్రమ విద్యుత్తును వాడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసు కుంటామని డి.పి. ఈ ఈ ఈ.టి. హైమావతి అన్నారు. మంగళవారం పంగులూరు మండలంలోని వివిధ గ్రామాల్లో హైమవతి,అద్దంకి డివిజన్ ఈఈ మస్తాన్ రావుతో కలిసి విద్యుత్ చౌర్యానికి పాల్పడేవారిపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో అనధికారికంగా విద్యుత్ వాడుతున్న ఒకరిపై, అనుమతి తీసుకున్న కేటగిరిలో కాకుండా, వేరే క్యాటగిరిలో విద్యుత్ వాడుతున్న ఎనిమిది మంది పైన, అదనపు లోడును వాడుతున్న 83 మంది పైన కేసులు నమోదు చేసినట్లు హైమావతి తెలిపారు. వీరి దగ్గర నుండి రూ.2.56 లక్షల అపరాద రుసుమును వేసినట్లు ఆమె చెప్పారు. మండలంలో 31 బ్యాచ్‌లు ఈ దాడులలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి, మార్టూరు, డి ఈ ఈ లు టి. సత్యనారాయణ, గురవయ్య లతోపాటు అద్దంకి డివిజన్లోని ఏఈలు, జేఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు ప్రాచీన యుద్ధకళ కర్రసాము

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : అంతరించిపోతున్న ప్రాచీన యుద్ధకళను బాపట్లకు చెందిన ముత్తిరెడ్డి వెంకటేశ్వర్లు కుటుంబం నేటికీ కొనసాగించటం విశేషం. తండ్రి విద్యను పునికి పుచ్చుకుని కర్రసాము దినచర్యలో భాగంగా సాధన చేస్తున్నారు. జమ్ములపాలెం ఫ్లై ఓవర్ వద్ద మంగళవారం ప్రదర్శించి ప్రజల చేత ఔరా అనిపించుకున్నారు. బాపట్ల పట్టణం రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన ముత్తిరెడ్డి వెంకటేశ్వర్లు కుమారులు బాలనాయుడు, నాగుశ్వరరావు, వాసు కర్రసామును వారి ఆసక్తి కల వారికి నేర్పిస్తున్నారు. ఆత్మరక్షణ కొరకు ప్రాచీన కాలంలో ప్రాచుర్యం పొందిన కర్రసాము ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ యుద్ధ కళగా పిలువబడేది. పూర్వం యువకులు తమను తమ గ్రామాలను రక్షించుకోవడానికి యుద్ధ కళలో శిక్షణ పొందే వారు. అదేవిధంగా గ్రామాల్లో సాధారణంగా జరిగే దొంగతనాలను అరికట్టడనికి ఈ కర్ర సాము వారికి సహాయపడింది. ప్రస్తుత ఈ రోజుల్లో కర్ర సాము నేర్పించే వారే కరువైయ్యారు. ప్రాచీన యుద్ధకళ అంతరించిపోతున్న ముత్తిరెడ్డి వెంకటేశ్వర్లు ముగ్గురు కుమారులు వారి తండ్రి నుండి ఈ యొక్క విద్యను నేర్చుకొని వారి కుమారులకు వారి మనుమలు మనుమరాండ్రులకు ఈ కర్ర సాము నేర్పించి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిస్తున్నారు. తండ్రి నుంచి నేర్చుకున్న ఈ యుద్ధకళ మరచిపోకూడదు అని ఆత్మరక్షణ విద్యను అందరికీ నేర్పించి అందరి మన్నలను పొందుతున్నారు. సీపీఐ జిల్లా నాయకులు జేబీ శ్రీధర్ కర్రసాము ప్రదర్శన పర్యవేక్షించారు.

## ఘనంగా రైతు పోరాట మృత వీరుల వర్ధంతి

విశాలాంధ్ర - కొల్లూరు : జమిందారి అకృత్యాలకు ఎదురొడ్డి రైతు పోరాటంలో పాల్గొని అశువులు బాసిన మృతవీరుల 76వ వర్ధంతి కొల్లూరు మండలపరిధిలోని గాజుల్లంకలో సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 1947లో చల్లపల్లి జమిందారుకు వ్యతిరేఖంగా పోరాడుతున్న వారిపై పోలీసులు జరిపిన కాల్పుల్లో భావిరెడ్డి వియ్యమ్మ, సనక సుబ్బారావు, మత్తి సుబ్బారావు, తాడిశెట్టి వెంకటేశ్వరరావులు వీరమరణం పొందారు. వారి స్మారకార్థం సీపీఐ, సీపీఎం నాయకులు అమరవీరులకు విప్లవ నినాదాలతో ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత సీపీఐ నాయకులు బావిరెడ్డి ప్రభాకరరావు అమరవీరుల స్థూపానికి పూల మాల వేచి సీపీఎం నాయకులతో కలసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా సీపీఐ, సీపీఎం నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ కార్యక్రమాలకు నిరసనగా ఈనెల 14 నుంచి జాతా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వీటిని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తోకలవారిపాలెం సర్పంచి కృష్ణమోహన్, సీపీఐ, సీపీఎం నాయకులు బి.సుబ్బారావు, మాజీ ఎంపీపీ కృపానందం, నాగేశ్వరరావు, వి.వెంకట్రామయ్య పాల్గొన్నారు.

## విద్యోన్నతి ఫౌండేషన్ స్కాలర్ షిప్‌కు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - జె.పంగులూరు : విద్యోన్నతి ఫౌండేషన్ ద్వారా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన పరీక్షల్లో స్కాలర్ షిప్‌ల కోసం 15 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు విద్యోన్నతి ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఫిబ్రవరి 5వ తేదీ పంగులూరు, అద్దంకి ,ఇంకొల్లు, మండలాల్లోని పదో తరగతి విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వీరిలో ప్రతిభ కనబరిచిన ఒక్కో మండలానికి ఐదుగురు చొప్పున ఎంపిక చేశామని వీరికి ఇంటర్మీడియట్ తత్సమానమైన చదువు కొరకు స్కాలర్ షిప్ లు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షల్లో అద్దంకి మండల విద్యార్థులు ఎర్రగుంట్ల ప్రణీత్, చింతలపూడి రామకీర్తన, టీ.వీ.ఎస్. అశోక్, ఆరుద్ర లక్ష్మీ ప్రసన్న, సెనగ వెంకట జోత్న. ఇంకొల్లు మండల విద్యార్థులు ఎస్.కె. సన, ఎస్.కె ఆయేషా, తాటిపర్తి దీప్తి, గంజి పూజిత అంకమ్మ, పి. శైలజ. పంగులూరు మండలవిద్యార్థులు పి. సాయి చరణ్, టి ధనుష్ రెడ్డి, ఆర్. మనస్విని, జి సృజన, నాయుడు మానస ఎంపికైనట్టు తెలిపారు.

# స్వయం సహాయక సంఘాల పేరుతో కోట్లు స్వాహా

**- నిరక్షరాస్యులే లక్ష్యంగా బ్యాంక్ రుణాలు ఇప్పించిన కిలాడీలు**

**-ఆర్పీల చేతివాటం**

**-రుణమాఫీ పేరుతో బ్యాంకులు లూటీ**

విశాలాంధ్ర - రేపల్లె : ప్రజలకు విద్యా, వైద్యం, న్యాయం తప్ప ఏవి ఉచితంగా ఇవ్వకూడదు, ఉచితాలు ప్రజలను పని దొంగలుగా మార్చి దేశాన్ని మరింత బలహీన పరుస్తారు అన్న పెద్దల మాటలు అక్షర సత్యాలుగా మారాయి. మహిళలకు ఆర్థిక సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన పట్టణ పేదరిక నిర్ములనా సంస్థ ( మెప్మా) అక్రమాలకు అడ్డాగా మారింది. బాపట్ల జిల్లా, రేపల్లె పురపాలక సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న మెప్మాలో పనిచేస్తున్న యానిమేటర్లు స్వయం సహాయక సంఘాలను అడ్డుపెట్టుకుని బ్యాంకులను లూటీ చేశారు. సేకరించిన వివరాల ప్రకారం మెప్మాలో ఆర్పీలుగా పనిచేస్తున్న పట్టణంలోని 21వ వార్డుకు చెందిన ఇద్దరు మహిళలు, మరో మహిళ సహకారంతో 2019 ఏప్రియల్ 11కు ముందు ఉన్న గ్రూపులను టార్గెట్ చేసుకుని రుణమాఫీ వస్తుందని రుణాలు ఇప్పించారు. మరి కొంత మంది నిరక్షరాస్యులతో మాట్లాడి వారికి ప్రత్యేక పొదుపు సంఘాలు ఉన్నప్పటికీ, మీకు ఒక్కొక్కరికి రూ. 5 000 రుణాలు ఇప్పిస్తామని, తిరిగి కట్టవలసిన అవసరం లేదని నమ్మపలికి, వారిగ్రూప్ పేరుతో రూ. 10 లక్షలు రుణాలు పొంది అనుకున్న ప్రకారం రూ. 5 వేలు ఇచ్చి పంపారు. ఈ తతంగంలో మెప్మా లో పనిచేస్తున్న సిబ్బంది సహకారంతో పాటు బ్యాంక్ అధికారుల హస్తం కూడా ఉంది. గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో 11 గ్రూప్ లకు కలిపి సుమారు కోటి 15 లక్షల రూపాయల లింకేజీ రుణాలు తీసుకున్నారు. ఇలాగే మరికొన్ని బ్యాంకులలో కూడా రుణాలు పొందారు. తిల పాపం తలా పిడికెడు అన్న రీతిగా నిరక్షరాస్యులు అయిన గ్రూప్ మహిళలను ఏమరపాటుకు గురి చేసి ఒక్కొక్క గ్రూపుకి రూ.10 లక్షలు, కొన్ని గ్రూప్ లకు రూ.20 లక్షలు, మరి కొన్ని గ్రూపు లకు రూ.6 లక్షలురుణాలు తీసుకున్నారు. తీసుకున్న రుణాలు చెల్లించక పోవటం ఎన్నిసార్లు ఆర్పీలకు ఫోన్ చేసినా స్పందించక పోవటంతో గ్రూపు సభ్యుకు నోటీసులు పంపటంలో అక్రమాలు వెలుగు చూశాయి. ఒకే మహిళా సంఘం పేరు జీడిసిసి బ్యాంకు లోను, కెనరా బ్యాంకు లోను ఉన్నాయి. ఒక బ్యాంకు లో ఉన్న గ్రూపు మహిళల ఫోటోలకు, పేర్లు, చిరునామాలకు పొంతన లేకుండా ఉంది. నిజాంపట్నం, తాడేపల్లి, భీమవరం, అనకాపల్లి మరికొన్ని రూరల్ ప్రాంతాల చిరునామాలు, రేపల్లె పురపాలక సంఘంలో ఉన్న స్వయం సహాయక గ్రూపుల్లో ఉండటం విస్తుగొలుపుతుంది. ఉదాహరణకు జీడీసీసీ బ్యాంకు రేపల్లె శాఖ లో రోషిణి, అప్సరా, అప్పని, షాహీన, బిస్మిల్లా, రామకృష్ణ, శ్రీ నాగేశ్వరి, తేజ, జరీనా, ఫైజుల్లా, మహిళ పొదుపు సంఘాల పేర్లు ఉన్నాయి. కెనరా బ్యాంకు లో తేజ స్వయం సహాయక సంఘానికి మూడు విడతల్లో ఆసరా పథకం కింద రూ.39,766 రుణమాఫీ డబ్బులు పడ్డాయి. అలాగే అప్సరా కు రూ.1,12,191, బిస్మిల్లా గ్రూపు కు రూ.1,20,500, రామకృష్ణ గ్రూపు కు రూ,1,67,943 రోషిణి గ్రూపుకు రూ.1,48,756 రుణమాఫీ ఆసరా పథకం కింద అందాయి అయిన జీడీసీసీ బ్యాంకు సిబ్బంది మాత్రం మాకు ఏమి తెలియదు. మెప్మా వారు అటేస్టేడ్ చేశారు కాబట్టి రుణాలు మంజూరు చేశామని తెలిపారు.

ఆర్పీలు అక్రమాలకు పాల్పడిన ఘటన వాస్తవమే అని మెప్మా సీఎంఎం అన్నారు. ఇప్పటికే ఇద్దరు ఆర్పీలను విధులకు దూరంగా ఉంచామన్నారు. తప్పుడు పత్రాలతో అర్పిలు రుణాలు పొందిన మాట వాస్తవమే అని జీడీసీసీ బ్యాంకు మేనేజర్ వెంకట రమణ అన్నారు. రికవరీ చెయ్యకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మెప్మా సిబ్బంది రుణాలు పొందే వారి దరఖాస్తులు ఆన్ లైన్ చెయ్యక పోవటం వలన తప్పు జరిగింది అన్నారు.

# విశాలాంధ్ర బాపట్ల జిల్లా

## 15 నుంచి సముద్రంలో చేపల వేట నిషేధం

విశాలాంధ్ర - నిజాంపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదీ నుంచి జూన్ 14వ తేదీ వరకు సముద్రంలో చేపల వేట నిషేధం విధిస్తున్నట్లు నిజాంపట్నం ఎఫ్.డీ.వో-2 పి.సాయి సందీప్ తెలిపారు. మంగళవారం అయన మాట్లాడుతూ సముద్రంలో మత్స్య సంపద అభివృద్ధి, ప్రత్యుత్పత్తి సమయాన్ని పరిగణలోనికి తీసుకుని 61 రోజుల పాటు ప్రభుత్వం వేట నిషేధాన్ని విధిస్తున్నట్లు తెలిపారు. నిషేధ కాలంలో మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి సముద్రంలో చేపల వేట చేస్తే ఏపీ ఎంఎఫ్ఆర్ యాక్టు ద్వారా తగు చర్యలు తీసుకోవడంతో పాటు బోటుల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. మత్స్యకారులకు వేట నిషేధ కాల భృతిని మంజూరు చేసేందుకు ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ల వారీగా వేట నిషేధ కాల జాబితాను తయారు చేసేందుకు ఈ నెల 17వ తేదీన బోట్లను తనిఖీ చేసేందుకు తనిఖీ బృందం ల్యాండింగ్ సెంటర్ల వద్దకు వస్తారని ఆ సమయంలో బోటు యజమానులు అందరూ తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు. వేట నిషేధ కాల భృతిని పొందడానికి అర్హులు ఇతర ప్రభుత్వ పథకాలలో లబ్ధిదారులై ఉండకూడదని, కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని, 18 నుండి 60 సంవత్సరాల వయసు ఉన్న మత్స్యకారులు మాత్రమే అర్హులని, వార్షిక ఆదాయం గ్రామీణులకు రూ.1.20 లక్షలు, పట్టణాల్లో రూ.1.44 లక్షలకు మించరాదని, కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న, ఇన్కమ్ టాక్స్ చెల్లిస్తున్న వారు అనర్హులు అని చెప్పారు. పూర్తి వివరాలకు నిజాంపట్నం మత్స్యశాఖ కార్యాలయంలో సంప్రదించాలని అయన కోరారు.

## నేతన్న కుటుంబాన్ని ఆదుకోండి

విశాలాంధ్ర - చీరాల : పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం జట్టిపాలెం గ్రామంలో చేనేత కుటుంబానికి చెందిన శీలం లక్ష్మయ్య అనే చేనేత కూలి ఈ ఏప్రిల్ 4వ తేదీన పిడుగుపాటుకు గురై మరణించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శీలం వెంకటేశ్వర్లు పరామర్శించి వారి కుటుంబ సభ్యు లను ఓదార్చి అనాధలైన కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దినదిన గండం నూరేళ్ల ఆయుష్షుగా ఉన్న చేనేత రంగంలో ఆకలి చావులతో ఎందరో మరణిస్తున్నారని అలాగే ప్రకృతి వైపరీత్యాల వలన నేడు ఓ నేతన్న కుటుంబం వీధిపాలవటం విచారకరమన్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన సాయం వెంటనే ఆ కుటుంబానికి అందే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకటేశ్వర్లు తో పాటుగా పల్నాడు జిల్లా తొగటవీర క్షత్రియ సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రంగు చేపల పెంపకం పై శిక్షణ

విశాలాంధ్ర - నిజాంపట్నం : తీర ప్రాంతంలో మత్స్య పర్యావరణ సంసిద్ధతను పెంపొందించడానికి నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్విని యోగం చేసుకొని జీవనో పాధులను పెంపొందించుకో వాలని నిజాంపట్నం ఎఫ్.డీ.వో షేక్ కౌసర్ తెలిపారు. మండలంలోని నిజాంపట్నం - 4 సచివాలయం వద్ద మంగళవారం రెండవ రోజు రంగు చేపల పెంపకం పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా ముత్తాయపాలెం నందు గల నాబార్డ్, సేర్చ్ ఆర్గనైజేషన్ వారు నిర్వహిస్తు న్న ఈ కార్యక్రమంలో శిక్షణకారులకు కె.రంగనాథ్ గ్లాస్ ట్యాంకులు తయారీ విధానం, రంగు చేపల పెంపకంపై వివరించారు. అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ, గ్రీన్ క్లైమేట్ ఫండ్ వారి ఆర్థిక నిధులతో తీర ప్రాంతంలో మత్స్య పర్యావరణ సంసిద్ధతను పెంపొందించడానికి, ప్రత్యామన్యాయ ఉపాధి కల్పన ద్వారా జీవనోపాధి పెంచుకోవడానికి ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎఫ్.డీ.వో షేక్ కౌసర్ తెలియజేశారు.

## జగనన్నతోనే సంక్షేమం

విశాలాంధ్ర - జె.పంగులూరు : సంక్షేమ పథకాలతో పేద ప్రజలను ఆదుకుంటూ, రాష్ట్ర ప్రజలను అభివృద్ధి చేస్తున్నాడు మా నమ్మకం నువ్వే జగన్ అంటూ వైసీపీ నాయకులు మంగళవారం ముప్పవరం గ్రామంలో ఇంటింటికి తిరిగారు. మా నమ్మకం జగన్ అనే స్టిక్కర్లు ఇళ్లకు అంటించారు. రాష్ట్ర అభివృద్ధిని గురించి ప్రతిపక్షాలు ప్రజలను పక్కదో పట్టిస్తున్నాయని, ఆ మాటలు ఏమీ పట్టించుకోకుండా వైసిపికి సహకారం అందించాలని ప్రజలను కోరారు. 2024 లో మళ్ళీ వైసీపీ గెలిస్తే ప్రజలకు మరింత సంక్షేమ పథకాలు, అమలు చేస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్పవరం గ్రామ సర్పంచ్ రైతు సాంబశివరావు, ఎంపీటీసీ పూసల గంగాధర్, వైసీపీ బాపట్ల జిల్లా సేవాదళ్ అధ్యక్షులు పులికం కోటిరెడ్డి, వైసీపీ నాయకులు శంకర్ రెడ్డి, తోట రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండె పోటుతో ప్రయాణీకుడు మృతి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : ఆర్‌టిసి బస్సులో ప్రయాణీస్తుండగా గుండె పోటు రావడంతో ఓ ప్రయాణీకుడు బస్సులో ప్రాణాలను కొల్పోయిన సంఘటన ఇది. సేకరించిన వివరాల ప్రకారం విజయవాడకు చెందిన మందపాకల హరినాధ్‌బాబు (60) మంగళవారం వివిధ పనుల నిమిత్తం రేపల్లెకు వచ్చి సాయంత్రం తిరిగి విజయవాడవెళ్ళేందుకు రేపల్లె నుంచి వయా కరకట్టమీదుగా విజయవాడ వెళ్ళు ఎపి07జడ్ 0456 నంబరు గల ఆర్‌టిసి బస్సులో ప్రయాణీస్తుండగా మండలంలోని ఓలేరు సమీపంలో హరనాధ్‌బాబుకు వాంతుల అయ్యాయని పెదపులివర్రు చేరుకునే సమయంలో పక్కకు వాలిపోయినట్లు ప్రయాణీకులు తెలిపారు. విషయం తెలుసుకున్న డ్రైవర్ హుటాహుటిన బస్సును వెల్లటూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చాడు హరనాధ్‌బాబును పరీక్షించిన 108 సిబ్బంది అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. భట్టిప్రోలు పోలీసులు వైద్యశాలకు చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

## 'మా నమ్మకం నువ్వే జగన్'

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రభుత్వ పథకాల ప్రచారంలో భాగంగా రాష్ట్ర వైసీపీ ఇచ్చిన పిలుపుమేరకు మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం నేతలు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని రజానగరం, తాళ్లూరు, మాధవరం గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకట్ రెడ్డి, సచివాలయాల జెసిఎస్ కన్వీనర్ యాడిక శ్రీనివాస్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా వైసిపి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలలో భాగంగా అందుతున్న పథకాలను తెలుసు కుంటూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. నవ రత్నాల అమలులో భాగంగా ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి చేకూరినట్లేనని ప్రజలు ఆనందోత్సవాలతో వారికి స్వాగతం పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో రజానగరం సర్పంచ్ ఎస్కే కాలేశా వలి, ఎంపీటీసీ మేడగం వెంకట్రామిరెడ్డి, తాళ్లూరు సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, మాధవరం సర్పంచ్ తాటికొండ రేణుక, వైసీపీ నాయకులు చిన్న ఆంజనేయ రెడ్డి, జయరామిరెడ్డి పాల్గొన్నారు.